అందని ధాన్యం డబ్బులు

- డబ్బులకోసం రైతన్న ఎదురుచూపు
- కొనుగోలు చేసింది 49వేల మెట్రిక్ టన్నులు
- అమ్మిన రైతులు 8201 మంది
- అందాల్సిన డబ్బులు రూ. 106కోట్లు



దామరగిద్ద కొనుగోలు కేంద్రం(ఫైల్)

దామరగిద్ద: ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం డబ్బులు సకాలంలో అందక రైతన్నలు ఆర్థిక ఇబ్బందులను ఎదర్కొంటున్నారు. వానాకాలం వరి పంటను ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యం డబ్బులు చాలా మంది రైతుల ఖాతాల్లో జమకాలేదు. దీంతో రైతులు డబ్బులకోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది. నారాయణపేట జిల్లా పరిధిలోని 11 మండలాల పరిధిలో 8201మంది రైతుల నుంచి 49వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. వీటికి సంబంధించి రూ. 106కోట్ల వరిధాన్యం డబ్బులు అందాల్సి ఉండగా ఇప్పటి రూ. 106కోట్లు అందినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన 1191మంది రైతులకు రూ. 3కోట్ల డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయి.

దామరగిద్ద మండలంలో..

మండలంలోని 14ఐకేపీ కేంద్రాలు, మరో 3పీఏసీఎస్ కేంద్రాల్లో 14617మంది రైతుల నుంచి 426క్వింటాళ్లు కొనుగోలు చేశారు. వీరికి 7.42కోట్ల డబ్బులు అందాల్సి ఉండగా చాలా మంది రైతులకు డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమకాలేదు. కాగా రైతులు తాము పండించిన ధాన్యం డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు.

డబ్బులు జమకాలేదు..



మల్‌రెడ్డిపల్లి ఐకేపీ కేంద్రంలో వరిధాన్యం విక్రయించి 20 రోజులు దాటిన డబ్బులుబ్యాంక్ ఖాతాలో జమకా లేదు. మొత్తం 216క్వింటాళ్ల వరి ధాన్యం విక్రయించాను. రూ. 4.75లక్షలు బిల్లు రావాల్సి ఉంది. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగితే అప్పుడు ఇప్పుడు అంటున్నారు. చాలా మందికి డబ్బులు పడ్డాయంటున్నా తమకు మాత్రం డబ్బులు అందలేదు. అధికారులు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

– వీరారెడ్డి, రైతు పిడెంపల్లి, దామరగిద్ద

డబ్బులు త్వరలో అందుతాయి..

రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వరిధాన్యం డబ్బులు ఇప్పటివరకు 98శాతం రైతుల ఖాతాల్లో జమచేశారు మిగిలిన రైతులకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు అందాల్సి ఉంది. ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే మిగిలిన రైతులందరికీ వరి ధాన్యం డబ్బులు అందుతాయి.

– సుదర్శన్‌గౌడ్, జిల్లా పౌరసరఫరాల అధికారి, నారాయణపేట

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మరికల్‌లో సభ్యులకు క్రీడాదుస్తులను అందజేస్తున్న విండో చైర్మన్

మరికల్: గ్రామీణ క్రీడాకారులు రాణిస్తేనే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో అవకాశం వస్తుందని విండో చైర్మన్ వెంకట్రామరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తీలేర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న టీం సభ్యులకు బస్వరాజ్, అశోక్, వెంకటేష్‌గుప్త, హరీష్‌కుమార్ రెడ్డి క్రీడాదుస్తులను అందజేశారు. ఓటమి, గెలుపును సహజంగా తీసుకొని క్రీడలు ఆడాలని వారికి సూచించారు.

దామరగిద్ద: మండలంలోని ఉడ్మల్‌గిద్దలో స్థానిక యువకులు యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. స్థానిక పెద్దలు బాల్‌చందర్‌రెడ్డి, క్రీడలను ప్రారంభించారు. క్రీడా నిర్వహకులు భీములు అంజప్ప, వెంకటప్ప, ఆశోక్, ఎండీ చాంద్ రాములు, ఆనంద్, నరేష్ పాల్గొన్నారు.



దామరగిద్దలో..

ముగ్గుల పోటీలు ..

కోరమండల్ ఇంటర్‌నేషనల్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు శంభులింగం, కంపెనీ ప్రతినిధులు రవికుమార్, జైపాల్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



ఊట్కూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న నాయకులు

ఊట్కూరు: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ నాయకులు కొత్తకోట కార్తీక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిప్రాసిపల్లిలో సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం కలుగుతాయన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ బస్వరాజుగౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యజ్ఞేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యజ్ఞదత్తు, రవికుమార్, ఆంజనేయులు, సత్యం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

మాగనూర్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాకలి తాయప్ప తనయుడు వినయ్ (22)మెదడు సంబంధిత వ్యాధితో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతు మృతి చెందాడు. దీంతో శనివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాయప్ప కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఆయన వెంట ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మరికల్: మండలంలోని ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ప్రవీణ్ అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య రూ. 10వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకున్న వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, ఆంజనేయరెడ్డి, రఘు పాల్గొన్నారు.

జోరుగా పేకాట.. పట్టించుకోని అధికారులు

మాగనూర్: మండల పరిధిలోని వాడ్వట్, కొత్తపల్లి, మాగనూర్ గ్రామాల్లో పేకాట జోరుగా సాగుతుందని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రధానంగా ఇండ్లలో ఈ పేకాట ఆడుతున్నారని అంటున్నారు. ముఖ్యంగా మైనార్ బాలురు, యువకులతోపాటు పెద్దవారు కూడా నిత్యం పేకాట అడుతూ.. బానిసలుగా మారుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసుఅధికారులు ఆయా గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పేకాటను నివారించాలని కోరుతున్నారు.

ఇంటింటికీ అక్షతల పంపిణీ



జాజాపూర్‌లో అక్షతలను పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లో అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షతలను శనివారం భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. పలువురు మహిళలు కళశాలతో ముందు నడువగా కరసేవకు వెళ్లిన భక్తులు తలపై పెట్టుకుని రామ నామ జపం చేస్తు ముందుకు కదిలారు. అనంతరం ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఈ నెల 22వరకు అక్షతలను దేవుడి సన్నిధిలో ఉంచాలని, ఆ తర్వాత తలపై చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు పాల్గొన్నారు.

నర్వ: అయోధ్య శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్టు వారు అందించిన శ్రీరామ అక్షతల శోభయాత్ర శనివారం పెద్దకడ్మూర్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు ప్రవీణ్‌కుమార్ నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలతో, ప్రత్యే భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అక్షతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ఉపసర్పంచ్ గోవిందు, ఎంపీటీసీ రాధవెంకటయ్య, మాజీ సర్పంచ్ మమతారామన్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జానకిరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని ఆయాగ్రామాల్లో అయోధ్య అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22 రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అక్షతలను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. కార్యక్రమంలో ధార్మిక సంఘం నాయకులు మల్లికార్జున్, సర్పంచ్ వెంకటప్ప, ఆంజనేయులు, శివరాం, కేశవులు తదిరులు పాల్గొన్నారు.

మాగనూర్: అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికీ అక్షతల పంపిణీని నేరడగం గ్రామస్తులు శనివారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని కొల్లూరులో శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ శ్రీరామ అక్షతలను పంపిణీ చేశారు. గ్రామ పురవీధుల్లో భజనలు చేస్తు ప్రతి ఇంటికీ వెళ్లి అక్షతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, ఎల్లారెడ్డి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: పట్టణంలోని బీసీ కాలనీలో అయోధ్య రాములోరి అక్షతలను శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ మంజులశ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ యువకులు, పెద్దలు బాజాభాజంత్రీల మధ్య శ్రీరామ..జయ రామా..జయ జయ రామా అంటూ అక్షతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.



దామరగిద్దలో..

దామరగిద్ద: అయోధ్య రాముడి మందిరంలో ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అందజేసిన దివ్య అక్షతలను మండల కేంద్రంలో శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్, తపస్, బీజేపీ, బీజేవైఎం, వీఎచ్‌పీ కరసేవకులు అక్షతలను ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు గోపాల్‌రావ్, సత్యనారాయణ కరణం రమేష్, వెంకట్రాములు, రాఘవేందర్‌గౌడ్, రవి, రఘు, వెంకట్రామరెడ్డి, నర్సిరెడ్డి, నాగేందర్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో అక్షతలు పంపిణీ చేస్తున్న కాలనీవాసులు



ఊట్కూర్‌లో..



మాగనూర్‌లో..

క్లుప్తంగా

శివకుమార్‌రెడ్డికి సముచిత స్థానం కల్పించాలి

నారాయణపేట రూరల్: గత ఇరవై ఏళ్లుగా కాంగ్రెస్‌కు సేవ చేస్తున్న కుంభం శివకుమార్‌రెడ్డికి పార్టీ తగిన న్యాయం చేస్తూ సముచిత స్థానాన్ని కల్పించాలని కౌన్సిలర్ సలీం ఒక ప్రకటనలో కోరారు. పార్టీని నమ్ముకుని, కార్యకర్తలకు బలంగా ఉండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. సొంత డబ్బులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన శివకుమార్‌రెడ్డికి ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించాలని కోరారు.

ఇంటి గోడలపై జైశ్రీరామ్



మరికల్: అయోధ్యలో ఈ నెల 22న రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల సందర్భంగా మండలంలోని శనివారం ఇంటి గోడలపై జైశ్రీరామ్ స్టికర్ల కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందు, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో టీములుగా ఏర్పడి గ్రామంలోని ప్రతి వాడలోని ఇళ్లగోడలకు జైశ్రీరామ్ స్టికర్లు వేస్తున్నారు. కార్యక్రమంలో విశ్వహిందు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వతంగా తాగునీటి సౌకర్యం



అమరచింత: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండాలో తాగునీటి ఇబ్బందులు రాకుండా అందిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు తండాను శనివారం సందర్శించారు. మిషన్ భగీరథ ద్వారా రూ.రెండు లక్షలతో ప్రపోజల్స్ పంపామని, త్వరలోనే అసంపూర్తిగా ఉన్న పైప్‌లైన్ పనులను పూర్తి చేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తండాలో సీసీ రహదారులతో పాటు డ్రెయినేజీల నిర్మాణ పనులను త్వరిత గతంగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీఎస్ గోపి, నాయకులు ఆయూబ్‌ఖాన్, అరుణ్‌కుమార్, మహేందర్‌రెడ్డి, నాగునాయక్, హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్(హన్వాడ): ప్రభుత్వ భవనమైన ఎంపీపీ కార్యాలయాన్ని రాజకీయాలకు వాడుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ కార్యాలయాన్ని రాజకీయ ప్రెస్‌మీట్‌కు వాడుకోవడంపై మండిపడ్డారు. వెంకటయ్య, వేముల కృష్ణయ్య, షబ్బీర్‌హుస్సేన్, జిల్లెల శేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



అమరచింత: ఏఐకేఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, టీపీసీసీ గీతకార్మిక సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. రైతు సమస్యలపై రైతు పక్షాన ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక రైతు సంఘం తమదే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా, ఆయూబ్‌ఖాన్, అజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రజట్టు కోచ్ నర్సింహకు సన్మానం



మహబూబ్‌నగర్ క్రీడలు: జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు కోచ్ నర్సింహను స్థానిక మెయిన్ స్టేడియంలో శనివారం పలువురు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్‌బాబు నర్సింహను అభినందించారు. జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జియావుద్దీన్, ఉపాధ్యక్షుడు అనిల్, బాల్‌రాజు, అహ్మద్ హుస్సేన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

నర్వ: ఈ నెల 28న, వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహసభలను విజయవంతం చేద్దామని ఐఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గొల్ల రాంచంద్రి అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పంచాయతీ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి ప్రమాదబీమా రూ. 10లక్షలు, గ్రాట్యూటీ, పీఎఫ్, కనీస వేతనం అమలు దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎదిరింటి నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్‌రాము, మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఎల్లప్ప, శ్రీను, నర్సింహ, చిన్నయ్య, కేశవులు, అంజి పాల్గొన్నారు.

ధ్వంసమవుతున్న పట్టింపేది..



కొత్తపల్లిలో రైతువేదిక అద్దాలను పగలగొట్టిన దుండగలు

మాగనూర్: పంటల సాగుపై రైతులకు సలహాలు, సూచనలు చేసేందుకు నిర్మించిన రైతువేదికలు అధికారులు పర్యవేక్షణ లోపంతో విలువైన వస్తువులు ధ్వంసమవుతున్నాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు వేల హెక్టార్లకు ఒక్కొక్క క్లస్టర్ చొప్పున ఆయా క్లస్టర్ల వారిగా రూ. లక్షలు ఖర్చు చేసి రైతు వేదికలను నిర్మించారు. వివరాల్లోకి వెళ్లితే.. మండల పరిధిలోని కొత్తపల్లిలో నిర్మించిన రైతువేదిక భవనంలోని విలువైన వస్తువులను దుండగలు ధ్వంసం చేశారు. దీంతో రూ. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన రైతు వేదికలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న ఏలిగెండ్ల వెంకటేష్

నారాయణపేట రూరల్: సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ జిల్లా నూతన కమిటీని శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలిగెండ్ల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సభ్యులను ఎన్నుకుని ప్రమాణపత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడిగా దినేష్‌వర్మ, ఉపాధ్యక్షుడిగా చిన్నయ్య, కార్యదర్శిగా కిరణ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జిగా మాధవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎల్ల కుర్మయ్యలను నియమించారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. సమాచారహక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్‌ను నియమించి ఆర్‌టీయాక్ట్‌ను కాపాడాలన్నారు.

సమాజ నిర్మాణంలో స్త్రీలపాత్ర గొప్పది



సదస్సులో ప్రసంగిస్తున్న రెవరెండ్ డాక్టర్ జాయ్ చెరియన్

స్టేషన్ మహబూబ్‌నగర్: సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పదని హైదరాబాద్ రాంనగర్‌లోని యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ ఫౌండర్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జాయ్ చెరియన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చిలో శనివారం కల్వరి ఎంబీ సంఘం-స్త్రీల సమాజం ఆధ్వర్యంలో ఒక్క రోజు స్త్రీల రిట్రీట్ (సదస్సు)నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ జాయ్ చెరియన్ ప్రసంగించారు. పిల్లలు సమాజంలో ఇతరుల పట్ల ఏ విధంగా గౌరవంగా మెలగాలో, సమాజం పట్ల వారికున్న బాధ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో స్త్రీలకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ రెవరెండ్ ఎస్.వరప్రసాద్, వైస్ చైర్మన్ బీఐ జేకబ్, కార్యదర్శి జేఐ డేవిడ్, కోశాధికారి టీఏ.స్టీవెన్, ఇమ్మాన్యుయెల్ రాజు, స్త్రీల సమాజం ప్రతినిధులు ఎం.నిస్సీ నిరవంజని సుధీర్, బీపీ.లిడియా యోహాన్, పి.భాగ్యమ్మ మరియన్, డెబోరా సామ్యేల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



విజేత జట్టుతో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు



నవాబుపేటలో...

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పిల్లలమర్రి రోడ్డు సమీపంలోని ఎండీసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ శనివారం ముగిసింది. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ ఎస్ఎస్‌యూఐ జట్టు-హన్వాడ-2 జట్ల మధ్య జరిగింది. ఎస్ఎస్‌యూఐ జట్టు 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. టోర్నీ బహుమతుల ప్రదానోత్సవంలో డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని సర్పంచ్ శంకరప్ప అన్నారు. శనివారం పెద్దాయపల్లి పరిధి సేరిగూడ గ్రామంలో ఎస్‌పీఎల్-3 పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వేణు, లింగం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం మరింతగా కృషి చేస్తుందని డీసీసీ అధికార ప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి అన్నారు. శనివారం నవాబుపేటతో పాటు కొల్లూర్, పుట్టోనిపల్లితండా, చౌడూర్, హజిలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన విలేజ్ ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నీలను ఆయన ప్రారంభించారు. సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, సౌజన్య, నర్సింహనాయక్, కాంగ్రెస్ మండల అధక్ష్యుడు రాంచంద్రయ్య, యూత్ జిల్లా అధ్యక్షుడు వాసుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'రైతుబంధు' విడుదల చేయండి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు బంధు విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటికీ చర్యలు చేపట్టలేదని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామిక వాదులు దీనిపై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. వెంటనే డబ్బులు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.